APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 16 - 10- 2026 | సంపుటి : 18 | సంచిక : 35 | పేజీలు : 12 | వెల : 6 /-



వరంగల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

2 లో..



## కరెంట్ కోతలకు కాంగ్రెస్సే కారణం..

- రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్
- బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
- ఎల్ నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ
- నిషేధిత భూముల వ్యవహారాన్నీ ప్రస్తావించిన హరీశ్ రావు
- ప్రజలు, అధికారులు సీఎం పదవికి ముప్పుగా మారొచ్చని హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు. ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో

మిగతా 2వ పేజీలో..





# వరి వేయొద్దు!

## తేల్చిచెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. వేస్తే నష్టపోతారని హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్రంలో రైతులు వరి పంట వేస్తే నష్టపోతారు. వరి పంటను ఒక సీజన్ వాయిదా వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. గురువారం అయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సీఎం మాట్లాడుతూ ఒకవేళ మీరు పంటలు వేస్తే మేము నీళ్లు అందించలేము. దాంతో పెట్టిన పెట్టుబడి నష్టపోవడంతో పాటు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని అయన హెచ్చరించారు. దేశాన్ని కాపాడిన రైతులు పెద్ద మనసు చేసుకుని ఒక సీజన్ వరిని వాయిదా వేసుకోవాలని కోరారు. రోజు నీళ్లు కొనలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అందుబాటులో ఉన్న 200 టీఎం సీలు తాగడానికే ఉపయోగించు కోవాలి. ఇదే రైతులకు నేను ఇచ్చే సూచన.. చేసే విజ్ఞప్తి అని అన్నారు. తేడాది 462 టీఎంసీల నీళ్లు ఉండే.. కానీ ఈరోజు 209 టీఎంసీల నీళ్లే ఉన్నాయి. ఈ నీటిని ఇప్పుడు పంటలకు ఇవ్వలేం. ఒకవేళ ఇస్తే.. తాగడానికి నీళ్లు ఉండవని అన్నారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించుకోవాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్చి నెలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు అక్టోబర్ లోనే నమోదవుతున్నాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే 38 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు. ఎంత ధర చెల్లించడానికైనా మేం ముందుకొచ్చినా.. విద్యుత్ దొరకని పరిస్థితి వచ్చింది. అయినా మేము

మిగతా 2వ పేజీలో..

## ఉద్యోగులకు కరెంట్ కష్టాలు

- యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్
- విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు

2 లో..

## ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

ఎస్ఐఆర్‌పై రాహుల్ గాంధీ పిటిషన్.. • ఎస్ఐఆర్ పిటిషన్‌పై ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు • నిరసన వేదికగా జంతర్ మంతర్ తొలగింపు పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు నోటీసులు • సీసీ టీవీ దృశ్యాలను భద్రపరచాలని ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భారీగా ఓట్ల తొలగింపు, అక్రమాలు జరిగాయంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేడు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఎస్ఐఆర్ వ్యవహారంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు ఇటీవల సుప్రీంకోర్టుకు ర్యాలీగా వెళ్లి ఉమ్మడి పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగినఓట్ల తొలగింపులు, మార్పులపై స్వతంత్రంగా ఆడిట్ నిర్వహించాలని ప్రతిపక్ష నేతలు కోరారు. ఇందుకోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో సాంకేతిక నిపుణులు, ప్రముఖ పౌరులతో కూడిన స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఓటరునైనా ముందస్తు నోటీసు ఇవ్వకుండా, తన వాదన వినిపించే అవకాశం కల్పించకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా



మిగతా 2వ పేజీలో..

## ఇస్లాంలోకి మారితే బీసీ రిజర్వేషన్ వర్తించదు..

2 లో..



## ఏసీబీ వలలో విద్యుత్ ఏఈ

**హైదరాబాద్, నీలగిరివార్త :**
హైదరాబాద్‌లోని పాతబస్తీలో రూ1.20 లక్షల లంచం తీసుకుంటూ విద్యుత్ ఏఈ ఏసీబీ కి పట్టుబడ్డాడు. సంతోష్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని మదన్నపేట సెక్షన్కు చెందిన విద్యుతు శాఖ ఏఈ పండల సందయ రాకేష్...ఆరు కొత్త విద్యుత్ మీటర్ల మంజూరు కోసం రూ. 1,20,000 లంచం

మిగతా 2వ పేజీలో..

## మెట్టెక్కని మెట్రో

• అనాథగా హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ! • విస్తరణలో వెనుకబాటు.. • ఫైళ్లు దాటని రెండో దశ ప్రాజెక్టు.. • నిధుల భాగస్వామ్యంపై కుదరని ఏకాభిప్రాయంతో జాప్యం.. • తెలంగాణకు కేంద్రం అన్యాయం..

**హైదరాబాద్, నీలగిరివార్త :**
దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, వ్యాపార హబ్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం.. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ విషయంలో మాత్రం ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే వెనుకబడిపోతోంది. ఢిల్లీ 390 కిలోమీటర్లకు పైగా ట్రాక్‌తో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు వేల కోట్ల కేంద్ర నిధులతో తమ రెండో, మూడో దశ పనులను శరవేగంగా పట్టాలెక్కిస్తున్నాయి. కానీ భాగ్యనగరంలో మొదటి దశ 69 కిలోమీటర్ల మేర పూర్తయి ఏళ్లు గడుస్తున్నా, రెండో దశ విస్తరణ మాత్రం ఫైళ్ల దశను దాటి పూర్తిస్థాయిలో పట్టాలెక్కలేదు. కొన్నేళ్లుగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 38 వేల కోట్లకు పైగా అంచనాతో 122 కిలోమీటర్ల పైబడిన ఫేజ్-2 డీపీఆర్‌లను కేంద్రానికి సమర్పిస్తున్నప్పటికీ.. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి రావాల్సిన కీలక ఆమోదాలు, నిధుల భాగస్వామ్యంపై ఏకాభిప్రాయం రావడం లేదు. ఉత్తరాది నగరాల ప్రాజెక్టులకు, మహారాష్ట్ర, గుజరాత్ మెట్రో నెట్‌వర్క్‌లకు

మిగతా 2వ పేజీలో..

## కేంద్ర ఖజానాకు భారీ ఆదాయం..

### రూ.13.38 లక్షల కోట్ల పన్నుల వసూళ్లు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తూ ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో భారీ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో అక్టోబర్ 14 నాటికి నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ. 13.38 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13.21 శాతం అధికమని ఆదాయ పన్ను శాఖ నేడు విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కార్పొరేట్ పన్ను, నాన్-కార్పొరేట్ పన్ను (వ్యక్తిగత ఆదాయ పన్ను), 'సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్' (ఎస్‌టీటీ) వసూళ్లు పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. రిఫండ్‌లను సర్దుబాటు చేయక ముందు, స్థూల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 14.89 శాతం పెరిగి రూ. 16.03 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక



సంవత్సరం ఇదే కాలంలో ఈ వసూళ్లు రూ. 13.95 లక్షల కోట్లుగా ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది పన్ను చెల్లింపుదారులకు జారీ చేసిన రిఫండ్‌లు కూడా గణనీయంగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 24.22 శాతం పెరిగి రూ. 2.65 లక్షల కోట్లకు చేరినట్లు అధికారిక డేటా వెల్లడించింది. విభాగాల

మిగతా 2వ పేజీలో..

## సింగరేణిని ప్రైవేటీకరించం

మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టీకరణ • ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి • బీఆర్ఎస్ పాలనపై మంత్రి విమర్శలు.. • సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ • ఆధారాలు లేని విమర్శలను పట్టించుకోవద్దని కార్మికులకు సూచన

**హైదరాబాద్, నీలగిరివార్త :**
సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే

మిగతా 2వ పేజీలో..






## మరో కేంద్ర మంత్రి రాజీనామా ?

### కొత్త టీం ఎప్పుడు?

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ హఠాత్తుగా తన పదవితో పాటు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం కలకలం రేపింది. తమిళనాడులో బిజెపి మూలాలను పటిష్టం చేసేందుకు,

మిగతా 2వ పేజీలో..

# ఇస్లాంలోకి మారితే బీసీ రిజర్వేషన్ వర్తించదు..

## సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారినంత మాత్రాన తమిళనాడులోని బీసీ ముస్లిం (బీసీఎం) రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్‌తో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. హిందూ సామాజిక వ్యవస్థ నుంచి ఇతర మత సామాజిక వ్యవస్థలోకి మారిన వ్యక్తి.. గతంలో తనకు ఉన్న సామాజిక వెనుకబాటుతనాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) కింద రిజర్వేషన్ కోరలేరని ధర్మాసనం పేర్కొన్నట్లు బార్ అండ్ బెంచ్ వెల్లడించింది. మత మార్పిడి జరిగినంత మాత్రాన గుర్తింపు పొందిన వెనుకబడిన ముస్లిం సమాజాల్లో ఏదో ఒకదానికి చెందినవారిగా పరిగణించలేమని స్పష్టం చేసింది.తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వు ఏంటి?: 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఓ ఉత్తర్వు జారీ చేసింది. వెనుకబడిన తరగతులు (బీసీ), అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబీసీ), డీనోటిఫైడ్ కమ్యూనిటీలు (డీఎన్‌సీ), షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) చెందినవారు ఇస్లాంలోకి మారితే.. వారికి బీసీ ముస్లిం కేటగిరీలో కమ్యూనిటీ సర్టిఫికెట్లు ఇచ్చి రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని అందులో పేర్కొంది. అయితే, ఈ ఉత్తర్వును మద్రాస్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది. తమిళనాడులో బీసీ ముస్లింలుగా గుర్తించిన ఏడు సమాజాల్లో సభ్యత్వం జన్మ ఆధారంగా నిర్ధారితమవుతుందని, మతం మారడం వల్ల మాత్రమే వాటిలో సభ్యత్వం లభించదని తెలిపింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఏడు ముస్లిం సమాజాల అంశంతమిళనాడులో బీసీ ముస్లిం కేటగిరీ కింద అన్సార్, దెక్కనీ ముస్లింలు, దుబేకులా, లబ్బాయిస్ (రోవ్థర్, మరక్కాయర్ సహా), మాపిళ్ల, షేక్, సయ్యద్ సమాజాలను గుర్తించారు. హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారినంత మాత్రాన వీటిలో ఏదో ఒక సమాజానికి చెందినవారిగా ధ్రువీకరించలేమని హైకోర్టు పేర్కొంది. ప్రభుత్వం మాత్రం మత మార్పిడి వల్ల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనం తొలగిపోదని వాదించింది. రిజర్వేషన్ ప్రయోజనాలు కోల్పోకుండా చూడటమే ఉత్తర్వు ఉద్దేశమని తెలిపింది. కానీ సుప్రీంకోర్టు ఆ వాదనను అంగీకరించలేదు. ఈ కేసు సమీర్ అహ్మద్ అనే వ్యక్తి పిటిషన్‌తో మొదలైంది. ఆయన 2015లో హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారి, లబ్బాయి ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తిగా కమ్యూనిటీ సర్టిఫికెట్ కోరారు. అధికారులు దరఖాస్తును తిరస్కరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో భాగంగానే తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వుపై న్యాయపోరాటం సాగింది.

# సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

- విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్
- యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్
- విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు
- విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ
- విద్యుత్ కోతలపై సీఎం రేవంత్ తీవ్ర అసంతృప్తి
- ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు



రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

# మెట్టెక్కని మెట్రో

మొదటి పేజీ తరువాయి

కేంద్ర బడ్జెట్‌లలో వేల కోట్ల రూపాయలను కేటాయిస్తున్న మోదీ సర్కార్.. దేశానికే భారీగా పన్నులు చెల్లిస్తున్న హైదరాబాద్ మెట్రో విషయానికి వచ్చేసరికి మాత్రం కొర్రీలు పెడుతూ జాప్యం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.హైదరాబాద్‌కు గనక సమగ్రమైన ప్రజా రవాణా మౌలిక సదుపాయాలు అందితే.. అది ముంబై, బెంగళూరులను సైతం వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రగామి నగరంగా అవతరిస్తుందన్న వాస్తవం కేంద్ర పెద్దలకు తెలియంది కాదు. తక్కువ జీవన వ్యయం, మెరుగైన శాంతిభద్రతలు, ఐటీ-ఫార్మా రంగాల్లో అపార అవకాశాలు ఉన్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేలా మెట్రో పూర్తయితే అంతర్జాతీయ పెట్టుబడులన్నీ ఇక్కడికే పోటెత్తుతాయి. అందుకే, ఇతర రాష్ట్రాల నగరాల పోటీతత్వాన్ని కాపాడేందుకు హైదరాబాద్‌పై ఆర్థిక, మౌలిక వసతులపరమైన ఆంక్షలు పరోక్షంగా అమలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.రాజకీయ నాయకత్వ బలహీనతలు, కేంద్ర వివక్ష కారణంగా అంతిమంగా నష్టపోతున్నది సామాన్య హైదరాబాద్ పౌరుడే. ట్రాఫిక్ రద్దీతో నిత్యం నరకం చూస్తున్న ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్యులు మెట్రో విస్తరణ కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. కేంద్రం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రం తక్షణమే సంపూర్ణ అనుమతులు మంజూరు చేసి, తన వాటా నిధులను విడుదల చేయాల్సిన చారిత్రక అవసరం ఉంది. లేకపోతే దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మహానగరానికి అన్యాయం చేసినట్లే అవుతుంది.

# సింగరేణిని ప్రైవేటీకరించం

మొదటి పేజీ తరువాయి

సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఏసీబీ వలలో విద్యుత్ ఏఈ

మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేసాడు. లంచం డబ్బు తీసు కుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాకేష్ నుంచి లంచం నగదు స్వాధీనం చేసుకున్నారు.

**వేములవాడలో తాహశీల్దార్..**

వేములవాడ : వేములవాడ రూరల్ కార్యాలయానికి చెందిన తహసీల్దార్ కమ్ జాయింట్ సబ్-రిజిస్ట్రార్ మహమ్మద్ అబూబకర్ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. గురువారం నాడు బాధితుడు తన అత్తకు చెందిన వ్యవసాయ భూమిని తన తండ్రికి బహుమతి దస్తావేజును నమోదు చేయాలని కోరాడు. అందుకుగాను వేములవాడ రూరల్ కార్యాలయానికి చెందిన భూ భారతి ఆపరేటర్ శంకసాల అనిల్ కుమార్ ద్వారా రూ. 8,000/- లంచం డిమాండ్ తాహశీల్దార్ చేసి, స్వీకరించగా కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

**పిడుగురాళ్ల :** భారతరత్న, భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈరోజు పిడుగురాళ్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా ఉన్న కలాం విగ్రహం వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పిడుగురాళ్ల భగ్ కన్వీనర్ ఎం. వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని నమ్మిన కలాం జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. యువతలో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొని డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం కి ఘన నివాళులు అర్పించారు.

# బార్ల లక్కీ డ్రాకు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

టీసీయుఆర్ (తెలంగాణ క్యూర్ అర్బన్ రీజియన్) పరిధి లోని 14 బార్లకు, మిగిలిన కార్పొరేషన్ మునిసిపాలిటీల్లో 27 బార్లకు వచ్చిన దరఖాస్తుల్లో శుక్రవారం జరిగే లక్కి డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక కోసం ఎక్సైజ్శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.టీసీయుఆర్ పరిధిలోని 14 బార్లకు 4251 దరఖాస్తులు వచ్చాయి. కార్పొరేషన్ మునిసిపాలిటీల్లోని 27బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి. టీసీయుఆర్తో పాటు అన్ని జిల్లాలో ఈ నెల 16 శుక్రవారం ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారుల సమక్షంలో డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక చేస్తారని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. టీసీయుఆర్ పరిధిలోని 14 బార్లకు సంబంధించిన లక్కి డ్రాను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ తీస్తారు. మిగిలిన జిల్లాలో ఆయా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా లక్కి డ్రాలో బార్ లైసెన్సీలను ఎంపిక చేస్తారు. టీసీయుఆర్లోని 14 బార్లకు సైబరాబాద్, గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్లు పర్యవేక్షిస్తారు. దరఖాస్తుదారులకు ఇప్పటికే వాట్సాప్ ద్వారా..ఫోన్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారాన్ని చేర వేశామని అందరు ఉదయం




తొమ్మిది గంటల వరకు హాజరు కావాలని డిప్యూటి కమిషనర్లు కోరారు. మిగిలిన కార్పొరేషన్ మునిసిపాలిటీల్లో 27 బార్లకు వచ్చిన దరఖాస్తుల్లో శుక్రవారం జరిగే లక్కి డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక కోసం ఎక్సైజ్శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.టీసీయుఆర్ పరిధిలోని 14 బార్లకు 4251 దరఖాస్తులు వచ్చాయి. కార్పొరేషన్ మునిసిపాలిటీల్లోని 27బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి. టీసీయుఆర్తో పాటు అన్ని జిల్లాలో ఈ నెల 16 శుక్రవారం ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారుల సమక్షంలో డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక చేస్తారని ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

# మరో కేంద్ర మంత్రి రాజీనామా ?

మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. సాధారణ రోజు కూలీల కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రధాని మోదీ మంత్రివర్గంలో భాగస్వామ్యం కల్పించడం గొప్ప గౌరవమని, ఇకపై పార్టీ ఆర్గనైజేషన్‌కు తన సమయాన్ని కేటాయిస్తానని ఎక్స్ వదికగా వేసిన పోస్ట్‌లో మురుగన్ స్పష్టం చేశారు.మురుగన్ వైదొలగడం కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదని, రాబోయే రోజుల్లో మోదీ 3.0 సర్కార్‌లో జరగబోయే భారీ మంత్రివర్గ విస్తరణ కు ఇది ప్రధాన సంకేతమని భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేంద్ర మంత్రివర్గంలో పలు కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర మంత్రులు రవ్‌నీత్ సింగ్ బిట్టూ, జార్జ్ కురియన్ తమ పదవులకు రాజీనామా చేయగా, హర్దీప్ సింగ్ పురీ, బి.ఎల్. వర్మ వంటి సీనియర్లను పార్టీ రాజ్యసభకు పునరుద్ధరించలేదు. మరోవైపు సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రాను ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా నియమించడంతో ఒక వ్యక్తికి ఒకే పదవి నిబంధన ప్రకారం ఆయన కూడా మంత్రిపదవి నుంచి తప్పుకోనున్నారు.ఇలా దాదాపు అరడజనుకు పైగా కేంద్ర మంత్రి పదవులు ఖాళీ కావడంతో, ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో భారీ రీ-షఫుల్‌కు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, అలాగే 2029 సార్వత్రిక ఎన్నికల వ్యూహాలకు అనుగుణంగా కేంద్ర క్యాబినెట్‌లో ప్రాంతీయ, సామాజిక సమతుల్యతను దెబ్బతినకుండా చూసేందుకు బిజెపి అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని నింపేలా స్థానిక నాయకులను సంస్థాగత బాధ్యతల్లోకి మళ్లిస్తూ, లోక్‌సభ సభ్యులుగా ఉన్న కొందరు సీనియర్లకు కేంద్రంలో అవకాశం కల్పించవచ్చని ప్రచారం సాగుతోంది.మురుగన్ లాంటి సీనియర్ నేతలను తిరిగి క్షేత్రస్థాయికి పంపి, కేంద్రంలో ఖాళీ అయిన స్థానాలను కొత్త ముఖాలతో భర్తీ చేసేందుకు వీలుగా ఢిల్లీ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు, పార్టీ యంత్రాంగాన్ని రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం చేయడమే లక్ష్యంగా మోదీ-అమిత్ షాల ద్వయం ఈ మంత్రివర్గ విస్తరణ వేదికగా కొత్త వ్యూహాలను అమలు చేయబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలన

**వరంగల్ :** హైదరాబాద్ స్థాయిలో అత్యాధునిక కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో జిల్లా కేంద్రంలోని పాత సెంట్రల్ జైలు ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 24 అంతస్తుల నూతన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ రోజు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రి, ఎంపీ లు, ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆసుపత్రి ప్రాంగణంలోని వివిధ విభాగాలను కలియతిరుగుతూ నిర్మాణ పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న వైద్య విభాగాలు, రోగులకు అందించనున్న సదుపాయాలు, చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలను సంబంధిత అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలకు ఆధునిక వైద్య సేవలు మరింత చేరువయ్యే అవకాశంతో పాటు పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన చికిత్స అందుతాయనిపేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క , ఎంపీలు వేం. నరేందర్ రెడ్డి, బలరాంనాయక్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కే.ఎల్. నాగరాజు , గుండు సుధారాణి వైద్యాధికారులు తదితరులు పాల్గొనారు.

# వరి వేయొద్దు!

మొదటి పేజీ తరువాయి

అందరినీ ఆదుకొని.. రైతుల పంటలు దెబ్బతినకుండా కాపాడుకున్నాం. రైతులకు 20వేల మూడు మెగా వాట్ల విద్యుత్తును అందించాం. చరిత్రలో ఏ రోజూ ఈ స్థాయిలో విద్యుత్ వినియోగం జరగలేదు. ఎన్నో రకాలుగా తిప్పలు పడి.. మార్కెట్ డిమాండ్‌ను సరఫరా చేశామని అన్నారు.ఎల్‌నినో' విపత్తు మొత్తం ప్రపంచాన్నే దెబ్బ తీస్తుందని.. మేము 2026 ప్రారంభంలోనే చర్చించాం. వాతావరణ నిపుణులు, శాస్త్రవేత్తలు మమ్మల్ని హెచ్చరించినా.. నేడు పరిస్థితి చెయ్యి దాటిపోయిందని అన్నారు.పక్క రాష్ట్రం ఏపీలో బయట సంస్థల దగ్గర ఒక్క యూనిట్ విద్యుత్ రూ.15కు కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నారని అన్నారు. 1950 తర్వాత ఎన్నో సందర్భాల్లో ఎల్‌నినో వచ్చినప్పటికీ, ఈసారి అది మరింత తీవ్రమై సూపర్ ఎల్‌నినోగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నారని చెప్పారు. ఈ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలు, రైతులు, పశు సంపదను కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ అవసరమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కరెంట్ కోతలకు కాంగ్రెస్సే కారణం..

మొదటి పేజీ తరువాయి

సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

# ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పంజాబ్‌తో పాటు ఎన్నికలు జరగనున్న ఇతర రాష్ట్రాల్లో అర్హులైన ఓటర్లు చట్టం అనుమతించిన చివరి తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. పిటిషన్‌పై తుది నిర్ణయం వెలువడే వరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కూడా అభ్యర్థించారు.రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ ప్రసాద్ యాదవ్, సౌగతా రాయ్, సుప్రియా సూలే, సంజయ్ రౌత్, డి.రాజా తదితరులు ఈ పిటిషన్‌లో సహ పిటిషనర్లుగా ఉన్నారు. మరోవైపు, జంతర్ మంతర్‌ను నిరసన ప్రదేశంగా గుర్తించిన హోదాను తొలగించడాన్ని సవాలు చేస్తూ స్వాతి సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ప్రాంగణంతో పాటు సంబంధిత ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను భద్రపరచాలని ఆదేశించింది. అక్టోబర్ 10న ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల నేపథ్యంలో నిరసనలు, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రాకపోకలకు అంతరాయాలపై దాఖలైన ఇతర పిటిషన్లను కూడా ధర్మాసనం విచారించింది.

# కేంద్ర ఖజానాకు భారీ ఆదాయం..

మొదటి పేజీ తరువాయి

వారీగా పరిశీలిస్తే.. నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.97 లక్షల కోట్ల నుంచి రూ.5.99 లక్షల కోట్లకు పెరిగాయి. వ్యక్తులు, ఇతర సంస్థలు చెల్లించే నాన్-కార్పొరేట్ పన్నుల నికర వసూళ్లు రూ.6.54 లక్షల కోట్ల నుంచి రూ.6.92 లక్షల కోట్లకు చేరాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లావాదేవీలపై విధించే ఎస్‌టీటీ నికర వసూళ్లు రూ.30,901 కోట్ల నుంచి రూ.46,840 కోట్లకు పెరిగి బలమైన వృద్ధిని నమోదు చేశాయి.స్థూల వసూళ్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. గ్రాస్ కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్లు రూ.6.44 లక్షల కోట్ల నుంచి రూ.7.53 లక్షల కోట్లకు, గ్రాస్ నాన్-కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.7.20 లక్షల కోట్ల నుంచి రూ.8.03 లక్షల కోట్లకు పెరిగాయి. కంపెనీలు, వ్యక్తులు, ఇతర సంస్థల నుంచి వసూలు చేసే పన్నులన్నీ ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయని ఆదాయ పన్ను శాఖ తెలిపింది.

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 19 సంచిక 33 శుక్రవారం 16 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

## శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా లయన్ సముద్రాల ధనంజయ ఎన్నిక




4లో

## పేదింటి ఆడబిడ్డల పెళ్లికి భరోసా కల్యాణలక్ష్మి!



3లో

## సస్పెండ్ చేయాల్సింది డిప్యూటీ సీఎంను..
# చీఫ్ ఇంజనీర్‌ను కాదు!



2లో

- రాష్ట్రంలో విద్యుత్ కోతలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై చర్యలా?
- నాసిరకం బొగ్గు సరఫరాతోనే విద్యుత్ సంక్షోభం ఏర్పడిందని ఆరోపణ
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

## మహిళా శక్తితోనే
# వికసిత భారత్ సాధ్యం

- మహిళలు మార్కెట్‌ను సృష్టించేవారిగా ఎదగాలి
- జాతీయ సరస్ మేళా ద్వారా 15 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ
- మహిళా సంఘాల ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్, విస్తృత మార్కెట్లు
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్



2లో

## రైతుబీమా అమలు చేయకుంటే
# సీఎం ఇంటిని ముట్టడిస్తం

- పథకం బంద్ పెట్టి అన్నదాతల ఉసురు పోసుకుంటున్న సర్కార్
- రేవంత్‌రెడ్డి తీరు వల్ల 3వేల రైతు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి
- బాధిత కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- యథావిధిగా రైతుబీమా పథకాన్ని అమలుచేయాలి
- లేకపోతే సీఎం ఇల్లు, సెక్రటేరియట్‌ను ముట్టడిస్తం
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ టీ హరీశ్‌రావు స్పష్టం
- 22మంది రైతుబీమా రాని కుటుంబాలతో సమావేశం



సిద్దిపేట, అక్టోబర్ 15 : **నీలగిరి వార్త**

ఆపద సమయంలో ఆదుకొనే రైతుబీమా పథకాన్ని వెంటనే అమలుచేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు హెచ్చరించారు. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి వాళ్ల ఉసురుపోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో రైతుబీమా అందని 22 మంది కుటుంబాలతో గురువారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ ఆగస్టు 15నుంచి ఇప్పటివరకు ఒక సిద్దిపేటలో 22మంది, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3వేల మంది రైతులు మృతిచెందారని, ప్రభుత్వం రైతుబంధు నిలిపివేయడం వల్ల ఆ మూడు వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు.రైతుబీమా అమలు చేసి ఉంటే అన్ని కుటుంబాలు ఎందుకు కన్నీళ్లు పెడుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆగస్టు 14నుంచి ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించకపోవడం వల్లే రాష్ట్రంలో రైతుబీమా ఆగిపోయిందని చెప్పారు. మరి ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారని, ప్రభుత్వం ఎలా ఆదుకుంటుందో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి సైతం

మిగతా 2లో

## వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల



తాడేపల్లి **నీలగిరి వార్త** వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా గురువారం రాత్రి విడుదలైంది. వైఎస్సార్‌సీపీ విజయనగరం మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి, వైఎస్సార్‌సీపీ విశాఖ మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి పేరును పార్టీ ప్రకటించింది. మిగతా మేయర్ అభ్యర్థుల జాబితా:ఏలూరు మేయర్ అభ్యర్థిగా గంటా మోహన్‌రావు (జీఎంఆర్), మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా లంకా జ్యోతి,ఒంగోలు మేయర్ అభ్యర్థిగా కుప్పం ప్రసాద్, నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి,

మిగతా 2లో



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో
## ఐక్యంగా కృషి చేయాలి

**కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**
**ములుగు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి సీతక్క**

నారద న్యూస్, ములుగు, **నీలగిరి వార్త**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

- మిగతా 2లో పేజిలో



# రాష్ట్రపతి తో మంత్రి లోకేష్ భేటీ

అమరావతి, నీలగిరి వార్త

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, సరస్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం విజయవాడ నోవాటెల్ హోటల్ కు వెళ్లిన మంత్రి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము ని శాలువాతో ఘనంగా సత్కరించి మంగళగిరి చేనేత చీర, ఏటికొప్పాక కళాకృతిని బహూకరించారు.

## పట్టభద్రుల నిరాసక్తత..
# అధికారుల నిర్లక్ష్యం

మిగతా 2లో

**వెరిఫికేషన్‌లో అధికారుల అలసత్వం**
**మందకొడిగా ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు**
**నత్తనడకన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ**
**వచ్చిన దరఖాస్తులు 3,53,897 మాత్రమే**
**ఆమోదం పొందినవి 2409, తిరస్కరణ 220**
**ఇక మిలిగింది 20 రోజులే**




హైదరాబాద్, **నీలగిరి వార్త**

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ఎవరికీ పట్టని వ్యవహారంగా మారింది. అటు పట్టభద్రులైన ఓటర్ల నమోదు ప్రక్రియ అత్యంత నిస్తేజంగా, నత్తనడకన సాగుతుండగా..ఇటు వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శాసనమండలికి ఇద్దరు సభ్యులను ఎన్నుకొనేందుకుగాను ఓటర్లుగా నమోదు చేసుకొనేందుకు పట్టభద్రులు ఆసక్తి చూపడం లేదు.




## ‘140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశారు’..

- 18వ ఆసియా క్రీడల్లో పతకాలు కొల్లగొట్టిన భారత బృందం
- ఆసియాడ్ విజేతలకు ప్రధాని అభినందన..!
- ఇటీవల ఆసియా క్రీడల్లో పతకాలతో మెరిసిన భారతబృందం

2లో

# రైతుబీమా అమలు చేయకుంటే సీఎం ఇంటిని ముట్టడిస్తం



మెచ్చుకున్న రైతు బీమా పథకాన్ని నిలిపివేయడానికి ప్రభుత్వానికి మనసెలా వచ్చిందని ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాలు మన పథకాన్ని చూసి అమలు చేస్తుంటే.. ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బంద్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు సంక్షేమం గురించి గొప్పలు చెప్పే రేవంత్‌రెడ్డికి రూ.1,400 కోట్ల ప్రీమియం చెల్లించే తెలివి లేదా? అని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన 3వేల మంది రైతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ వెంటనే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఎల్‌ఐసీకి ప్రీమియం చెల్లించి యథావిధిగా రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే రైతు కుటుంబాలతో కలిసి సీఎం ఇంటిని, సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతు కుటుంబాలు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అసెంబ్లీ వేదికగా రైతు బీమా అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, బీమా డబ్బులు వచ్చేలా చేస్తామని చెప్పారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, ఆయుష్ ఉద్యోగులు, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలును విస్మరించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. గురువారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఆయన సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేండ్లు కావస్తున్నా ఆ హామీల అమలుచేయకపోవడంతో ఉద్యోగులు నిరాశకు గురవుతున్నట్లు తెలిపారు. 15వ తేదీ వచ్చినా వారికి వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 1న వేతనాలు ఇచ్చినట్టు గుర్తుచేశారు. వెంటనే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ప్రకారం జీపీఎఫ్, ఈఎస్ఐ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

స్కావెంజర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా..

సావెంజర్ల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కారానికి కృషిచేస్తానని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. సిద్దిపేటలో సమ్మెచేస్తున్న స్కావెంజర్లకు గురువారం సంఘీభావం తెలిపారు. సమస్యలను కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పది నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటం బాధాకరం, దసరా పండుగలోపు బకాయిలు విడుదలయ్యేలా కృషిచేస్తానని వారికి భరోసా ఇచ్చారు.

# వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల

కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డి

మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు:

ఇచ్ఛాపురం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా రాజ్యలక్ష్మి, పలాస మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా తలసు శ్రీపద్మ, నర్సీపట్నం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా చింతకాయల అనిత, యలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బి.తులసి,తుని మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పిట్ల రామతులసి, కొవ్వూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా మన్నె పద్మ,

రామచంద్రాపురం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా నాగేశ్వరరావు, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా నల్లమోతు తేజస్వీ,

తెనాలి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా మద్దలి శేషాచలం, చీరాల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా డా.ఇస్త్రాల్ల శెర్లి, బద్వేల్ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పొర్రెడ్డి నరసింహారెడ్డి, పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా వైఎస్ ప్రమీలమ్మ, మదనపల్లె మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా జింక చలపతి.

నగర పంచాయతీ అభ్యర్థులు:

ఏలేశ్వరం నగర పంచాయతీ అభ్యర్థిగా బదిరెడ్డి ఆశా లత,
ఉయ్యూరు నగర పంచాయతీ అభ్యర్థిగా పైడముక్కల దివ్య,
గురజాల నగర పంచాయతీ అభ్యర్థిగా పోలు వీరా రెడ్డి,
కనిగిరి నగర పంచాయతీ అభ్యర్థిగా పులి శాంతి రెడ్డి,
బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభ్యర్థిగా షేక్ షకీలా బేగం,
కమలాపురం నగర పంచాయతీ అభ్యర్థిగా మార్జుల కవిత లను ప్రకటించారు.

# సస్పెండ్ చేయాల్సింది డిప్యూటీ సీఎంను. చీఫ్ ఇంజనీర్‌ను కాదు!

హనుమకొండ అక్టోబర్15: రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు బాధ్యత వహించాల్సిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై చర్యలు తీసుకోకుండా, పేద సామాజిక వర్గానికి చెందిన చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గురువారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్షలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అధికారులను బాధ్యులను చేస్తూ చేతులు దులుపుకోవాలని చూస్తోందని విమర్శించారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అర్ధరాత్రి వరకు విధులు నిర్వహించే గిరిజన సామాజిక వర్గానికి చెందిన సురేష్ అనే అధికారిని సస్పెండ్ చేయడం అన్యాయమని ప్రవీణ్ కుమార్ అన్నారు. విద్యుత్ శాఖలో నెలకొన్న సమస్యలకు అసలు కారణాలను గుర్తించకుండా ఒక అధికారిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఇంధన శాఖపై ప్రభుత్వం ఎందుకు సమీక్షలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ రంగంలో అనుభవం ఉన్న నిపుణుల సేవలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని, థర్మల్ పవర్ స్టేషన్లలో ఐఏఎస్ అధికారుల నియామకాలపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత రంగాల్లో నైపుణ్యం ఉన్నవారిని కాకుండా ఇతరులను నియమిస్తున్నారని విమర్శించారు.

నాసిరకం బొగ్గుతోనే విద్యుత్ కష్టాలు

విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నాణ్యమైన గ్రేడ్-9 బొగ్గుకు బదులుగా నాసిరకం బొగ్గును సరఫరా చేయడం వల్ల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ కోతలు ఎల్‌నినో ప్రభావంతో వచ్చినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడినవేనని విమర్శించారు.

# ‘140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశారు’..

దేశం గర్వపడే ప్రదర్శన చేసిన క్రీడాకారులతో గురువారం భేటీ అయిన మోడీ ‘మీరు 140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశార’ని అన్నారు. ఆసియాడ్‌లో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన అథ్లెట్లు, క్రికెట్ టీమ్‌లను ప్రధాని ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో సన్మానించారు. ఈ సందర్భంగా భారత బృందం సతకాలు చేసిన జెర్సీని మోడీకి బహూకరించింది.నగోయ వేదికగా జరిగిన 18వ ఆసియా క్రీడల్లో పతకాలు కొల్లగొట్టిన భారత బృందాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోడీ కలిశారు. గత ఎడిషన్‌లో మాదిరిగా ఈసారి సెంచరీ కొట్టకున్నా సరే దేశ ప్రజలంతా గర్వపడే ప్రదర్శన చేసినందుకు వారిని మోడీ అభినందించారు.

‘మీరు 140 కోట్ల భారతీయులు గర్వపడేలా చేశారు. పోడియం మీద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరేయడం మీరు సాధించిన పెద్ద విజయం. అందుకే.. ఈ విజయం మీది మాత్రమే కాదు దేశంలోని కోట్లాది మందికి చెందుతుంది. దేశ ప్రజలందరి తరపున మిమ్మల్ని అభినందిస్తున్నా. 18వ ఆసియాడ్‌లో గెలుపొందిన 85 పతకాల్లో.. 38 మహిళా అథ్లెట్లు సాధించినవే. వీటిలో పదకొండు స్వర్ణాలు ఉండడం భారత్‌కు చాలా ప్రత్యేం. అద్భుత ప్రదర్శన చేసిన మహిళా అథ్లెట్లకు నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ఇక్కడ హాకీ జట్లు రెండు ఉన్నాయి. హాకీలో పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు పట్టేశాయి.ముఖ్యంగా.. మహిళల జట్టు 41 ఏళ్ల తర్వాత ఆసియాడ్‌లో మొదటిసారి పసిడి పతకంతో చరిత్ర లిఖించింది’ అని ఆసియా క్రీడల బృందంతో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడా శాఖా మంత్రి మన్సూఖ్ మాండవీయ, భారత కోచింగ్ బృందం, తదితరులు పాల్గొన్నారు. ఇటీవలే ముగిసిన ఆసియా క్రీడల్లో వందకు పదిహేను పతకాల దూరంలో ఆగిపోయిన భారత్.. నాలుగో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే.

# మహిళా శక్తితోనే వికసిత భారత్ సాధ్యం

అమరావతి, మహిళా శక్తిని ఆర్థిక శక్తిగా మార్చడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గురువారం విజయవాడ లో జాతీయ సరస్ మేళా ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించగలరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన ఆరు కోట్ల మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఇప్పటికే సుమారు మూడున్నర కోట్ల మంది మహిళలు లక్ష్యాన్ని చేరుకున్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఒడిశాలోని మారుమూల మన్యం నుంచి భారత రాష్ట్రపతి పీఠం వరకు సాగించిన ప్రయాణం, ద్రౌపది ముర్ము జీవితం మహిళల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకు, సామర్థ్యానికి నిదర్శనం. అడుగడుగునా సామాజిక అడ్డంకులు, వ్యక్తిగత జీవితంలో తీరని విషాదాలు ఎదురైనా, ఆ కన్నీటినే సమాజ సేవకు ఇంధనంగా మార్చుకున్న అపర ధైర్యశాలి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒకప్పుడు బ్యాంకు గుమ్మం తొక్కడానికే భయపడిన గ్రామీణ మహిళలు, నేడు దేశ బ్యాంకింగ్ వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారు. 2014లో సుమారు రూ.23 వేల కోట్లుగా ఉన్న మహిళా సంఘాల వార్షిక రుణ లావాదేవీలు గణనీయంగా పెరిగాయి. ఇప్పటివరకు మహిళా సంఘాలకు సుమారు రూ. 13 లక్షల కోట్ల రుణాలు అందించబడ్డాయి. డ్వాక్రా సంఘాలకు మరింత ఊతమిచ్చేలా రూ. 20 లక్షల వరకు రుణాలపై ప్రాసెసింగ్, తనిఖీ, డాక్యుమెంటేషన్ తదితర ఛార్జీలను రద్దు చేయడం ద్వారా ఒక్కో డ్వాక్రా సంఘానికి సుమారు రూ.33 వేల వరకు ఆదా అయ్యే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. రాష్ట్రంలో అమలు చేసిన ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించింది. మహిళా సంఘాల లావాదేవీల్లో పారదర్శకత పెంచేందుకు, డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టింది. స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాలను, వారి ఆర్థిక లావాదేవీలను డిజిటలైజ్ చేయడం కోసం భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ లోకో ఎస్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గతంలో ఢిల్లీకి పరిమితమైన జాతీయ సరస్ మేళాను విజయవాడలో నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యంగా కృషి చేయాలి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. కార్యకర్తల నిరంతర శ్రమ, త్యాగాల ఫలితంగానే నాయకులు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి

ములుగు జిల్లా అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలతో కూడుకున్నదని, ఇక్కడి నిరుపేద యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే పలు జాబ్ మేళాలు నిర్వహించినట్లు చెప్పారు. ఉపాధి కోసం యువత తమ కుటుంబాలను విడిచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులను తగ్గించేందుకు స్థానికంగానే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటీ రంగంతో పాటు ఆయిల్‌పామ్ పరిశ్రమ, ఇతర పరిశ్రమలను జిల్లాకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# రేపే సీజేపీ భారీ నిరసన..

**అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్న ఢిల్లీ పోలీసులు**

ఢిల్లీ, ఢిల్లీలో సీజేపీ చేపట్టనున్న ఆందోళన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు గురువారం వివరించారు. సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం, అక్టోబర్ 16న భారీ నిరసనకు ఆ పార్టీ ఫౌండర్ అభిజీత్ దీప్కే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ వద్ద ఉన్న సెంట్రల్ పార్క్‌లో లెహ్రా దో తిరంగా పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు దీప్కే ప్రకటించారు. దీనికోసం కార్యకర్తలు, దేశభక్తులు జాతీయ జెండాలతో రావాలని దీప్కే పిలుపునిచ్చారు.అయితే, ఈ నిరసనను వ్యతిరేకిస్తూ ఢిల్లీకి చెందిన వ్యాపార సంఘం అయిన పలికా బజార్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీజేపీ ఆందోళన వల్ల తమ వ్యాపారం దెబ్బ తింటుందని, తాము నష్టపోతామని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని, పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఢిల్లీ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ నితిన్ వాసుదేవ్ సంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మ ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు గురువారం ఢిల్లీ పోలీసులు బదులిచ్చారు.

సీజేపీ, ఆ పార్టీ ఫౌండర్ దీప్కే చేపట్టనున్న ఆందోళన విషయంలో తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఎలాంటి ఆందోళన తలెత్తకుండా, ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు కోర్టుకు హామీ ఇచ్చారు. తగిన నిఘా, భద్రత ఏర్పాటు చేశామని, అవసరమైతే దీప్కేపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోర్టుకు పోలీసులు వివరించారు. ఇదే సమయంలో.. సీజేపీ, దీప్కే ఈ ఆందోళన చేపట్టకుండా చూడాలంటూ పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. వారు ఆందోళన చేయకుండా నిరోధించేలా తాము ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది.

అయితే, ఈ విషయంలో ఇప్పటికే తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చామని కోర్టు తెలిపింది. సీఈసీ రాజీనామా కోరుతూ సీజేపీ ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా ఆందోళన జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలో నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను ఇప్పటికే సీజేపీ అగ్రనేతలు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తిహార్ జైలుకు తరలించారు.

# పట్టభద్రుల నిరాసక్తత.. అధికారుల నిర్లక్ష్యం

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు షెడ్యూల్ విడుదలై 20 రోజులు కావస్తున్నా 30 శాతం మంది కూడా తమ ఓటు హక్కు కోసం ముందుకురాలేదు. గతంలో ఈ రెండు స్థానాలకు ఎన్నికలు జరిగినప్పుడు 10 లక్షల మందికిపైగా ఓటర్లు ఉన్నారు. కానీ ఈసారి ఇప్పటివరకు కేవలం 3.53 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు అధికారులు సైతం వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటివరకు 3,53,897 దరఖాస్తులు రాగా, కేవలం ఒక్కశాతం దరఖాస్తులనే పరిశీలించారు. 3,53,897 దరఖాస్తుల్లో 2,409 ఆమోదం పొందగా, 220 తిరస్కరించారు.మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు గురువారం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గం పరిధిలో 1,52,905 దరఖాస్తులు రాగా, అందులో 94 దరఖాస్తులనే ఆమోదించారు. ఇంకా 99.9 శాతం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యి. రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాల్లో ఆమోదించిన దరఖాస్తుల సంఖ్య దాదాపు సున్నా. వరంగల్- ఖమ్మం- నల్లగొండ నియోజకవర్గంలో 2,00,992 దరఖాస్తులు రాగా, ఇప్పటివరకు ఆమోద పొందినవి 2,315 మాత్రమే. దాదాపు 1,98,460 (98.7%) దరఖాస్తులు పెండింగ్‌లో పడి ఉన్నాయి. బూత్ లెవల్ అధికారి (బీఎల్వో) స్థాయిలోనే లక్షలాది అప్లికేషన్లు నిలిచిపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది.

నాడు 5,31,268 ఓట్లు.. నేటి దరఖాస్తులు 1,52,905

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గం పరిధిలో గతంలో (2021) మొత్తం ఓటర్లు 5,31,268గా నమోదయ్యారు. కానీ ఈసారి ఇప్పటికి 1,52,905 దరఖాస్తులే వచ్చాయి. గతంతో పోలిస్తే దాదాపు 71 శాతం కంటే ఎకువ మంది పట్టభద్రులు ఇంకా నమోదు ప్రక్రియకు దూరంగానే ఉన్నారు. గతంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లా నుంచి 1,44,416 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు ఆ జిల్లా నుంచి కేవలం 43,624 దరఖాస్తులే వచ్చాయి. నాడు మేడ్చల్ మల్కాజిగిరి నుంచి 1,31,284 ఓట్లు ఉండగా, నేడు 28,561 దరఖాస్తులు, హైదరాబాద్ నుంచి 1,10,243 ఓట్లు ఉండగా, ఇప్పుడు 17,073 దరఖాస్తులు మాత్రమే అందాయి. గడిచిన ఐదేండ్లలో పట్టభద్రుల సంఖ్య గణనీయంగా పెరుగగా, దరఖాస్తులు మాత్రం బాగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లికి భరోసా కల్యాణలక్ష్మి!

**ఐదు మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.71.92 లక్షల చెక్కుల పంపిణీ**

**అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ: నీలగిరి వార్త

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ, డిండి, నేరేడుగొమ్ము, చందంపేట, కొండమల్లేపల్లి మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.71,92,000 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ఆడబిడ్డల వివాహాల కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలకు కొంత ఆర్థిక ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.

ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక భరోసా..

కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలు నాయక్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడంలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్కు నాయక్, నెర్మటి సతీష్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, దొండేటి మల్లారెడ్డి, మావిల్ల లక్ష్మినారాయణ, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల బధ్యా నాయక్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్, రామావత్ లాలునాయక్, కొప్పుల సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 28 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల పోటీ బోడ వెంకట





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : రానున్న కొవ్వూరు మున్సిపల్ ఎన్నికల్లో చైర్ పర్సన్ అభ్యర్థితో పాటు మొత్తం 28 వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బరిలో దిగుతారని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ వెంకట స్పష్టం చేశారు. గురువారం కొవ్వూరు పట్టణ అధ్యక్షులు బచ్చు బుజ్జి బాబు ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని మెరకు వీధిలో ఏర్పాటు చేసిన కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు విలేకరుల సమావేశంలో బోడ వెంకట మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కొవ్వూరు పట్టణానికి పూర్తిస్థాయి అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ సమస్యను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం సాధిస్తే టిట్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి, చైర్ పర్సన్ అభ్యర్థితో పాటు అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ మహమ్మద్ ఫసి ఉల్లా బేగ్, , జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాఖ పుల్లారావు, చాగల్లు మండల అధ్యక్షులు మట్ట సుబ్బారావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు కొడమంచిలి చంద్రశేఖర్, అరుంధతి రాష్ట్ర యువత అధ్యక్షులు జొన్నకూటి రవికుమార్, కొక్కురుపాటి బుల్లిస్వామి, గల్లా భాస్కరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గట్టి నవతారక్క, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, జె. శ్రీధర్ తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు.. ఫ్లెక్సీల తొలగింపు



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరుసాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై కోడ్ అమల్లోకి రావడంతో కొవ్వూరు పట్టణంలో ఎన్నికల నిబంధనల అమలు కఠినతరం అయింది. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని బహిరంగ ప్రదేశాలు, ప్రధాన జంక్షన్లలో ఉన్న ప్రముఖ రాజకీయ నాయకుల విగ్రహాలకు ప్రత్యేక కవర్లతో ముసుగులు వేస్తున్నారు. ఎన్నికల వేళ ఏ ఒక్క రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లబ్ధి చేకూడకూడదనే ఉద్దేశంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. కేవలం విగ్రహాలకే కాకుండా, పట్టణంలోని పలు ప్రాంతాల్లో వెలసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, కటౌట్లు, వాల్ రైటింగ్స్, పోస్టర్లను కూడా మున్సిపల్ యంత్రాంగం వేగంగా తొలగిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రచార సామగ్రిని పూర్తిగా తొలగించేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

ఈ ఆంక్షలు ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసి, ఫలితాలు వెలువడే వరకు నిరంతరం కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు స్పష్టం చేశాయి. నిబంధనలను ఉల్లంఘించి ఎక్కడైనా ప్రచార సామాగ్రిని ఏర్పాటు చేసినా లేదా కోడ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజలు ఈ నిబంధనలకు పూర్తిగా సహకరించాలని యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది.

# మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు గా వస్కుల సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**మాదిగ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా**

దేవరకొండ నీలగిరి వార్త

మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా సమావేశం గురువారం నల్లగొండలో జరిగింది. దేవరకొండ పట్టణానికి చెందిన విద్యుత్ శాఖలో ఏ డి ఈ ఉద్యోగం చేస్తున్న వస్కుల సత్యనారాయణ ను మాదిగ ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు గా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద దేవేంద్ర ప్రసాద్ ఏకగ్రీవంగా నియామకం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ తనను నియామకం చేసిన మందకృష్ణ మాదిగ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద దేవేంద్ర ప్రసాద్ కు జాతీయ ఉపాధ్యక్షుడు మల్లెపాక వెంకన్న రాష్ట్ర అధ్యక్షులు చేపట్టి యాదగిరి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అందించిన బాధ్యతను జాతీయ నాయకుల గౌరవాన్ని ప్రతిష్టకు భంగం కలగకుండా మాదిగ ఉద్యోగుల కోసం రాష్ట్రం నుండి జాతీయ స్థాయి వరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గా ఎన్నిక అయిన వస్కుల సత్యనారాయణ ను దేవరకొండ పట్టణ మాదిగ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.మాదిగ ఉద్యోగులకు అండగా ఉండడంతో పాటు సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందిస్తానని



మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎం ఈ ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు

# ఎన్ హెచ్ ఆర్ సి ఐడెంటి కార్డు నియామక పత్రం అందజేత

**నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి ఎన్ హెచ్ ఆర్ సి లో చేరిక**



దేవరకొండ నీలగిరి వార్త

ఎన్ హెచ్ ఆర్ సి పై విశ్వాసంతో వందలాదిగా దేవరకొండ నియోజకవర్గం తో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గం సైతం ఎన్ హెచ్ ఆర్ సి లో సభ్యత్వం పొందుతున్నారని ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.బి రాథోడ్ అన్నారు . గురువారం కొండమల్లేపల్లిలోని కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి మహిళలు తో పాటు పలువురు ఎన్ హెచ్ ఆర్ సి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు . ఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా మాట్లాడుతూ ఇటీవలే వివిధ మండలాల నుండి ఎన్ హెచ్ ఆర్ సి లో చేరారని నేడు సైతం ఎన్నోసార్ప్లో చేరడం జరుగుతుందని ఎన్ హెచ్ ఆర్ సి ప్రజల హక్కుల ఉల్లంఘన పై పోరాటం చేస్తుందని తెలిపారు. యువత, మేధావులు, న్యాయవాదులు, మహిళలు సీనియర్ సిటిజన్స్ ఎన్ హెచ్ ఆర్ సి లో పనిచేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి లో ఘనంగా ఐఎంఏ దసరా దాండియా ఎక్కం వేడుకలు

**ఉత్సాహంగా పాల్గొన్న వైద్యులు కుటుంబ సభ్యులు**

**విజయవంతంగా ముగిసిన దసరా దాండియా**




కొండమల్లేపల్లి నీలగిరి వార్త

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ) దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలోని విడీఎన్ ఫంక్షన్ హాల్ లో దసరా దాండియా ఎక్కం వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రాంతానికి చెందిన వైద్యులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పండగ వాతావరణం లో ఆనందంగా గడిపారు. ఈ ఈ వేడుకలకు డి సి హెచ్ ఎస్ డాక్టర్ భాను ప్రసాద్ తో పాటు ( ఐఎంఏ) దేవరకొండ శాఖ సభ్యులు హాజరయ్యారు. వైద్యులు వారి కుటుంబ సభ్యుల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు దసరా పండుగ విశిష్టతను ఆస్వాదించేందుకు ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచిందని తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న సభ్యులు పరస్పరం ఆత్మీయంగా కలుసుకొని ఆనందవస్త్రాలతో గడిపారు అందరి సహకారం చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయ వంతంగా ముగిసిందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు ( నిర్వాహకులు) మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిత్యం బాధ్యతలతో తీరిక లేకుండా ఉండే వైద్యులకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు పరస్పర స్నేహభావాన్ని ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వృత్తిపరమైన బాధ్యతలకు అతీతంగా వైద్యులు వారి కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ అనుబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఇలాంటి వేడుకలు ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు.

# దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆవరణ ముందు బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త తెలంగాణ సంస్కృతి సాం ప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పువ్వుల పండగ బతకమ్మ అని దేవర కొండ ప్రభుత్వ ప్రాంతీ య వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ అన్నారు. దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆవరణ ముందు వైద్యులు నర్సింగ్ శానిటేషన్ సిబ్బంది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ సంయుక్తంగా బతకమ్మలను తీసుకువచ్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాల ..అంటూ పాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడారు. ఆసుపత్రి ఆవరణ అంతా బతుకమ్మ సంబరాలతో నిండింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రకృతితో ముడిపడిన బతుకమ్మ అనాదిగా వస్తున్న సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకోగా ఆనందాల మధ్యన సాగిన బతుకమ్మ సూపర్ లను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘోర రోడ్డు ప్రమాదం.. మాజీ ఎంపీటీసీకి తీవ్ర గాయాలు



దేవరకొండ, నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ శివారులోని జంగాలకాలనీ వద్ద గురువారం రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాన్ని డీసీఎం ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాగిలాపూర్ మాజీ ఎంపీటీసీ తంగేళ్ల రామకృష్ణారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం జంగాలకాలనీ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని డీసీఎం ఢీకొనడంతో రామకృష్ణారెడ్డి ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో ఆయన కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది.వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. ఈ ప్రమాద ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది.

క్షతగాత్రున్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రిలో పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించాలని సూచించారు రామకృష్ణారెడ్డి త్వరగా కోలుకోవాలని అన్నారు

## వృద్ధ చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పునరుద్ధరించాలి

**టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పద్మశాలి సంఘాల నేతల వినతి**




గట్టుప్పల్ నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 15:

వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని పద్మ శాలి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. 59 ఏళ్లు పైబడిన చేనేత కార్మికులకు గతంలో అమలు చేసిన ఎక్స్‌గ్రేషియా పథకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ?చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధ కార్మికులు వయోభారంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అమలు చేసిన ఎక్స్‌గ్రేషియా పథకాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (టెస్కో)కు ఎన్నికలు నిర్వహించి పూర్తిస్థాయి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికలు నిర్వహించే వరకు సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు పర్సన్ ఇన్‌చార్జి కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు అక్కడికక్కడే మృతి



గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 15:

తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి ఓ గీత కార్మికుడు మృతిచెందాడు. ఈ విషాద ఘటన గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నర్సింగ్ రాములు (50) రోజువారీ పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చేతికొచ్చిన కుటుంబ పెద్ద అకాల మరణంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. మృతుడి కుమారుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంపత్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతుడు రాములుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా లయన్ సముద్రాల ధనంజయ ఎన్నిక

**అవయవ దానానికి పత్రాన్ని పూరించి అందించిన లయన్ సముద్రాల ధనంజయ**

**మరణించిన జీవించండి నినాదంతో ముందుకు**




హైదరాబాద్ నీలగిరి వార్త

అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాదులో గురువారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నూతనంగా పలువురిని నియమించారు ఈ సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన లయన్ సముద్రాల ధనంజయను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం చేశారు. ఈ సందర్భంగా లయన్ సముద్రాల ధనంజయకు నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సముద్రాల ధనంజయ సైతం తన అవయవాలను దానం చేయడానికి పూనుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మరణించిన జీవించండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా శరీర దానం అవయవదానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .అఖిల భారత శరీర అవయదానాల సంఘం స్థాపించి దేశ వ్యాప్తంగా ఈ మానవీయ ఉద్యమాన్ని నిర్మించామని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెంటర్ డాక్టర్ ఎస్ .విజయ్ కుమార్, చైర్ పర్సన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి, మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ ఆనంద్ స్వరూప్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై పకడ్బందీ శిక్షణ.. నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి: ఆర్‌డీఓ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధులు

కొవ్వూరు: కొవ్వూరు మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా గురువారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఆర్‌డీఓ కె. ఆనందరావు హాజరై, ఎన్నికల విధులకు నియమితులైన అధికారులకు దిశానిర్దేశం చేశారు.



ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాలు, ప్రవర్తనా నియమావళి మరియు పోలింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన వివిధ నిబంధనలపై అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల విధులను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆర్‌డీఓ ఆనందరావు అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా తావులేకుండా పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపాలిటీకి చెందిన పీవీవీ సాంబశివరావు, నిడదవోలు మున్సిపాలిటీకి చెందిన జి. ముత్తయ్య మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి.. పోలింగ్ సరళి, ఈవీఎంల నిర్వహణ మరియు అధికారుల బాధ్యతలపై వివరించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు అవసరమైన కనీస వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై నిఘా ఉంచి, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్ టౌన్ ప్లానింగ్ అధికారి మణి రామ్ వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా బలం మాది.. జడ్పీ పీఠంపై కురువ హక్కు గుర్తించాలి!

**కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ పదవి బీసీ కురువలకు కేటాయించాలి**

**పార్టీ అధిష్ఠానానికి పెద్దకడబూరు టౌన్ ప్రెసిడెంట్ దిడ్డికట్టి మల్లికార్జున విజ్ఞప్తి**



పెద్దకడబూరు: కర్నూలు జిల్లా రాజకీయాల్లో బీసీ కురువ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని, జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కురువలకు కేటాయించేలా పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాలని పెద్దకడబూరు టౌన్ ప్రెసిడెంట్ దిడ్డికట్టి మల్లికార్జున కోరారు. జిల్లాలో సుమారు నాలుగున్నర లక్షల మంది కురువ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉన్నారని, ఇంతటి జనాభా ఉన్న వర్గానికి రాజకీయ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.కురుబ సామాజిక వర్గం రాజకీయంగా, సామాజికంగా మరింత ముందుకు వెళ్లేందుకు కీలక పదవుల్లో అవకాశాలు కల్పించాలని ఆయన అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా కార్యక్రమాలకు బీసీ వర్గాలు అందిస్తున్న సహకారాన్ని గుర్తించి, నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా ఆయా వర్గాల్లో మరింత ప్రోత్సాహం కల్పించవచ్చని అభిప్రాయపడ్డారు.

జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి!

కర్నూలు జిల్లాలో కురువ సామాజిక వర్గానికి గణనీయమైన జనాభా ఉందని, ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి విషయంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని దిడ్డికట్టి మల్లికార్జున కోరారు. బీసీ వర్గాలకు రాజకీయంగా తగిన గుర్తింపు లభించినప్పుడే సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కురుబ సామాజిక వర్గం ఆకాంక్షలను పార్టీ పెద్దలు పరిగణనలోకి తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అధిష్ఠానం నిర్ణయంపై కురువ సామాజిక వర్గం ఆశలు!

జిల్లా స్థాయిలో కీలక పదవులు లభించడం వల్ల సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ప్రజాసేవలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, తమ వర్గ సమస్యలను ప్రభుత్వం, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలవుతుందని మల్లికార్జున అభిప్రాయపడ్డారు. కురుబ సామాజిక వర్గానికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కేలా పార్టీ అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.కురుబల ఆకాంక్షలకు గుర్తింపు లభిస్తుందా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వం సామాజిక సమీకరణాలను, అర్హతలను, నిబంధనలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు మల్లి దిడ్డికట్టి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీ శ్రీనివాసులు, కేటిశ్రీనివాసులు,జాలవాడి శ్రీను,వీరనాగప్ప, రంగస్వామి మహాదేవ,మండల కురువ కులస్థులు పాల్గొనడం జరిగింది

## నవరాత్రుల్లో భాగంగా కుంకుమార్చన పూజలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి స్వప్నలోక్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా గురువారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితుడు శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతిరోజు భవాని మాత వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు మాలాదారులు, కంకణదారులతో గణపతి పూజ, ప్రత్యేకార్చనలు, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కౌమారీ పూజలు, ప్రత్యేక దీపాలంకరణ, శ్రీ లక్ష్మీ సమేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు గురువారం కుంకుమ పూజలు, మంగళ హారతి, మహా నివేదన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఆర్ పాఠశాల యాజమాన్యం కొమిరెడ్డి మారుతి, మాలాధారులు, కంకణదారులు, కార్యవర్గం, కాలనీవాసులు, మహిళా మణులు, భక్తులు పాల్గొన్నారు.

## భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివి...

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం...**



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సాయిని మల్లేశం , మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం , విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపడానికి తన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు,దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం చేసిన కృషి మరువ లేనివన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, సమీయుల్లా అహ్మద్, సైద్, ఫయాజ్, అబూ బకర్, అమెర్, రౌఫ్,తదితరులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

## కామారెడ్డి జిల్లా గిరిజన మోర్చా నూతన కార్యవర్గం నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ఆదేశాల మేరకు బీజేపీ గిరిజన మోర్చా (ఎస్టి మోర్చా) జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ జాదవ్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత మార్పులలో భాగంగా కామారెడ్డి జిల్లా లోని గిరిజన మోర్చా జిల్లా



భారతీయ జనతా పార్టీ
తెలంగాణ రాష్ట్రం
BHARATIYA JANATA PARTY
ST MORCHA KAMAREDDY DIST COMMITTEE - 2026
పత్రికా ప్రకటన
తేది : 12-10-2026

బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్న రాజులు గారి ఆదేశాల మేరకు ఎస్టీ మోర్చా ( ST MORCHA ) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.

| S.No | Designation | Name | Mobile | Mandal |
|---|---|---|---|---|
| 1 | PRESIDENT | Anand Kumar Jadhav | 9490179412 | Jakkal |
| 2 | VICE-PRESIDENT | R. Devi Singh | 9490986202 | Nagireddypet |
| 3 | VICE-PRESIDENT | L. Vasanth | 8121163380 | Machareddy |
| 4 | VICE-PRESIDENT | N. Prakash | 7899154948 | Banswada |
| 5 | VICE-PRESIDENT | Pawar. Mohan | 9958495605 | Jukkal |
| 6 | GENERAL SECRETARY | Lakavath. Gopal | 9550704688 | Pitlam |
| 7 | GENERAL SECRETARY | Rathod.Ranjith | 6305685167 | Rama Reddy |
| 8 | SECRETARY | Naveen nayak | 8247418541 | Gandhari |
| 9 | SECRETARY | G. Ganesh | 8096004013 | Kamareddy |
| 10 | SECRETARY | N. Ramdas | 8523098430 | Pitlam |
| 11 | SECRETARY | Vishwanath | 9603784601 | Banswada |
| 12 | TREASURER | G. Ramesh | 9000787018 | Vami |
| 13 | MEDIA CONVENER | Mohan | 9948775825 | Banswada |
| 14 | MEDIA CO-CONVENER | R. Jeevan | 9961300344 | Jukkal |
| 15 | SOCIAL MEDIA CONVENER | Srinivas | 9866621002 | Yellareddy |
| 16 | SOCIAL MEDIA CO-CONVENER | K. Ravi Nayak | 7731994220 | Yellareddy |
| 17 | IT CONVENER | B. Gabbar Singh | 9989930064 | Gandhari |
| 18 | IT CO-CONVENER | K. Sandeep | 7695022875 | Banswada |
| 19 | OFFICE SECRETARY | B. Suresh | 6309553431 | Lingampet |
| 20 | OFFICE JOINT-SECRETARY | N. Vasanth | 7731858091 | Nizam Sagar |
| 21 | TOUR & MONITORING CONVENER | B. Babu Rao | 6302489570 | Gandhari |
| 22 | TOUR & MONITORING CO-CONVENER | L. Rajam Shankar | 7337558712 | Kamareddy |
| 23 | POLICY & RESEARCH CONVENER | G. Vinod Mothiram | 6301842548 | Kamareddy |
| 24 | POLICY & RESEARCH CO-CONVENER | M. Bobhi Chanyaa | 7702303578 | Kamareddy |
| 25 | MANN KI BAAT CONVENER | Roop Singh | 9441769833 | Banswada |
| 26 | MANN KI BAAT CO-CONVENER | E. Raghu | 9848896583 | Banswada |
| 27 | LEGAL CELL CONVENER | Rathod Ajeeth | 9840382342 | Jukkal |
| 28 | LEGAL CELL CO-CONVENER | M. Ganesh | 7288889506 | Kamareddy |
| 29 | DISTRICT EXECUTIVE MEMBER | Balu | 984880259 | Kamareddy |
| 30 | DISTRICT EXECUTIVE MEMBER | S. Ganesh | 9491936050 | Kamareddy |
| 31 | DISTRICT EXECUTIVE MEMBER | P. Reddya Nayak | 6304169750 | Kamareddy |
| 32 | DISTRICT EXECUTIVE MEMBER | Chandar Naik | 6281964074 | S.S Nagar |
| 33 | DISTRICT EXECUTIVE MEMBER | R. Anil | 9505004906 | S.S Nagar |
| 34 | DISTRICT EXECUTIVE MEMBER | Laxman | 7780139933 | Lingampet |
| 35 | DISTRICT EXECUTIVE MEMBER | Jairam | 9505397914 | Lingampet |
| 36 | DISTRICT EXECUTIVE MEMBER | B. Ashok | 9610230907 | Kamareddy |
| 37 | DISTRICT EXECUTIVE MEMBER | Batte Rahul | 8096744063 | Kamareddy |
| 38 | DISTRICT EXECUTIVE MEMBER | B. Narayana | 9803751112 | Kamareddy |

ఈ యొక్క నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయి.
Anand Kumar Jadhav
94901 79412
ST Morcha Kamareddy Dist President.

కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని అన్నారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేస్తూ గిరిజన ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ముఖ్యంగా గిరిజనుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని నమ్మించి నిండా ముంచిన కాంగ్రెస్ గిరిజనుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగ ఉద్యమాలు చేస్తామని అన్నారు.

# కూటమిలో జనసేనకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి టీవీ రామారావు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసి శ్రమించామని అలాగే ఇప్పుడు జరిగే మున్సిపాలిటీ పంచాయతీ ఎలక్షన్ లో కూటమి అభ్యర్థులు గెలుపు కోసం కలిసి శ్రమించామని జనసేన కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ టీవీ రామారావు తెలిపారు. గురువారం కొవ్వూరు జనసేన పార్టీ కార్యాలయంలో మీడియాతో టీవీ రామారావు మాట్లాడుతూ కూటమిలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గంలో జనసేనకు ఎమ్మెల్యే సీటు కేటాయిస్తారు అనుకున్నామని కేటాయించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ కూటమి ఆదేశాలకు కట్టుబడి తెలుగుదేశం అభ్యర్థి గెలుపు కోసం పార్టీ శ్రేణులు తీవ్రంగా కృషి చేశాయని చెప్పారు. కొవ్వూరుమున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూటమిలో భాగంగా టిడిపికి వచ్చే అవకాశం ఉందని మున్సిపాలిటీలో జనసేన పార్టీకి కౌన్సిలర్ స్థానాల కేటాయింపులో 28 వార్డులకు గాను తాము గెలిచే అవకాశాలున్న 12 స్థానాలు కేటాయించాలని కోరామని తెలిపారు. చైర్మన్ లేదా ఎమ్మెల్యే సీటు రాకపోయినా అడిగిన ఆ 12 స్థానాలనైనా కేటాయించి పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పార్టీ కోసం శ్రమిస్తున్న జనసైనికులను కష్టకాలంలో గుర్తించి, వారికి తగిన గౌరవం మరియు న్యాయం జరిగేలా కూటమి పెద్దలు చూడాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీకి



వ్యతిరేకంగా అసమానతలు సృష్టించే వారిని ప్రోత్సహించవద్దని, పార్టీని కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు డేగల రాము జనసేన పట్టణ మహిళా అధ్యక్షురాలు కే నవ్య నగలపాటి శ్రీనివాస్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దసరా ఎగ్జిబిషన్ ప్రారంభం..

**వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి!లి**

**కుటుంబ సమేతంగా వచ్చి వినోదాలను ఆస్వాదించండి**

**ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జ్యోతి ప్రసన్న**





దేవరకొండ నీలగిరి వార్త
దసరా పండుగను పురస్కరించుకుని దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , వారి సతీమణి జ్యోతి ప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు, వినోద కార్యక్రమాలను పరిశీలించారు.

వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ప్రసన్న

ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ప్రసన్న వంట పాత్రల స్టాల్‌ను సందర్శించి, పలు వంట పాత్రలను కొనుగోలు చేసి వ్యాపారులకు తొలి విక్రయంతో బోణీ చేశారు. పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించేలా ఆమె కొనుగోళ్లు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చిన్నారులకు వినోదం.. కుటుంబాలకు ఆహ్లాదం
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని అన్నారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆటవస్తువులు, అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆటలు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించండి
దసరా సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నారులకు వినోదంతో పాటు కుటుంబ సభ్యులందరికీ ఉత్సాహాన్ని అంది ంచేలా ఎగ్జిబిషన్‌ను ఆస్వాదించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహమ్మద్ రయాస్, పట్టణ కౌన్సిలర్లు, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఆర్.డి.ఏ.ఆధ్వర్యంలో పకడ్బందీగా ఉల్లాస్ ఎఫ్ఎల్ఎన్ఏటి పరీక్షలు ప్రశాంతం







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో ఉత్సాహంగా ఉల్లాస్- ఎఫ్ ఎల్ ఎన్ఏ టీ పరీక్షలు
15,556 మంది మహిళల హాజరు, 99.5 శాతం హాజరు నమోదు. కామారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డిఏ--టీ సెర్ప్ ఆధ్వర్యంలో ఉల్లాసం -- “అమ్మకు అక్షరమాల” కార్యక్రమంలో భాగంగా జాతీయ అక్షరాస్యత మిషన్ (నియస్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉల్లాసం --ఫ్లనాట్ పరీక్షలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. అదనపు డిఆర్డిఓ కె.పి. విజయలక్ష్మి పర్యవేక్షణలో కామారెడ్డి జిల్లాలో ఉల్లాసం --ఫ్లనాట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని 25 మండలాల్లో 520 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు.
గత నెల రోజులుగా స్వయం సహాయక సంఘాల్లో చదవడం, రాయడం రాని మహిళలను గుర్తించి, వారికి అక్షరాస్యత కల్పించేందుకు వివోఏ లు స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. చదవడం, రాయడంపై వారికి శిక్షణ అందించారు.ఉల్లాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో డి ఆర్ డి ఏ--టీ సెర్ప్ అధికారులకు మండలాల వారీగా విధులు కేటాయించి, పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు.
డిఆర్డిఏ అదనపు డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి గాంధారి, బాన్సువాడ, బీర్కూర్, మహ్మద్‌నగర్ మండలాల్లో పర్యటించి పలు ఉల్లాస్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్ ) ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ రవీందర్, కామారెడ్డి జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ శుభం క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.
సదాశివనగర్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని నిజామాబాద్ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. మెప్మా పరిధిలో పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 15,634 మంది అభ్యాసకులను పరీక్షలకు సిద్ధం చేయగా, 15,556 మంది మహిళలు పరీక్షలకు హాజరయ్యారు. దీంతో 99.5 శాతం హాజరు నమోదైంది.“అమ్మకు అక్షరమాల” పరీక్షలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పండగ వాతావరణాన్ని తలపించేలా మహిళలు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు కూడా పరీక్షా కేంద్రాలను సందర్శించి మహిళలకు ప్రశ్నపత్రాలు, పెన్నులు అందజేసి పరీక్షలను ప్రారంభించారు.
జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో, బాధ్యతాయుతంగా పూర్తి చేసి ఉల్లాసం -- ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి ( ఎన్ ఐ ఓ ఎస్ ) పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన సెర్ప్ సిబ్బంది, అదనపు డిఆర్డిఓ కె.పి. విజయలక్ష్మి, డీపీఎం లు, ఏపీఎం లు, సీసీ లు, వివో ఏ ం, పీడీ మెప్మా సిబ్బంది, ఆర్ పి మరియు సెర్ప్ --మెప్మా సిబ్బందిని డిఆర్డిఓ పి. దామోదర్ అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచి సామాజికంగా, ఆర్థికంగా మరింత సాధికారత సాధించేలా కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం దుర్మార్గం

-- తొర్తి శ్రీనివాస్,దీమీ జిల్లా కార్యదర్శి



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
గంభీ రావు పేట ఎస్ఐ శ్రీకాంత్ తో పాటు ఇతర పోలీసు అధికారులపై సివిల్ వివాదాల్లో దౌర్జ న్యాలకు పాల్పడుతున్నా రంటూ వచ్చిన కథ నాలపై స్పందించాల్సింది పోయి,ఏక్ దమ్ న్యూస్ జర్నలిస్టులను కిడ్నాప్ చేసి దాడులకు పాల్పడినట్లు తెలిసిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ ఘటనపై ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలి ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం,పోలీస్ కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని బిఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని,ప్రభుత్వం తక్షణమే స్పందించి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల గొంతు నొక్కడం అంటే ప్రజాస్వామ్య గొంతు నొక్కడమే అని తెలిపారు.ఈ కార్యక్రమం బి ఎం ఎస్ నాయకులు కుంచం మురళి,పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.గురువారం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబరు 160లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారు, ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులు ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, మండల ప్రత్యేక అధికారి అపర్ణ, హార్టికల్చర్ అధికారి జ్యోతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యజి, డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు సంధ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

మడికొండలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్'లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షులు నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ ప్రతినిధులతో రాబోయే వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర మంత్రి సీతక్క , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి 7 ఐ సిసి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి కుటుంబ నేపథ్యం కలిగిన, సమర్థుడైన అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో అధిష్టానం నిలిపిందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి పట్టభద్ర ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.

# కో-ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి కుల బాంధవులకు ఆత్మీయ సన్మానం



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం
చొప్పదండి మున్సిపాలిటీ కో-ఆప్షన్ ఎన్నికల్లో సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి కుల బాంధవులు మహేశుని సంధ్య-మల్లేశం, దూస అనసూర్య-కైలాసపతి గార్లను చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి కుల బాంధవులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ రెండు కో ఆప్షన్ సభ్యులను పద్మశాలి సమాజానికి ఇవ్వడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి వారు తమ వంతు కృషి చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.
పద్మశాలి సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ, సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని, యువత సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని, మాపై నమ్మకంతో పద్మశాలి కుల బాంధవులను కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా గౌరవ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం మరియు యువజన సంఘం తరపున వారికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అనుమండ్ల మహేష్, కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒల్లాల కృష్ణహరి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, వర్తక సంఘం అధ్యక్షులు సిరిపురం ప్రేమ్ కుమార్, మాజీ కుల సంఘం అధ్యక్షులు కొక్కుల ఇస్తారి, సామల రాజు, సీనియర్ నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య మాజీ సింగిల్ విండో చెర్మెన్ క్యాతం పురుషోత్తం, మాజీ వార్డ్ సభ్యులు దూస రమేష్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, ముఖ్య సలహాదారులు మంచికట్ల మల్లేశ్, సంఘం నాయకులు ఎన్నం మునిందర్, ఒల్లాల జగన్, దండె లింగన్న, దూస రాము, పెంటి భూమయ్య,ఒల్లాల నగేష్, జక్కని మల్లేశం, చెట్టిపెల్లి శ్రీనివాస్, తుమ్మ చంద్రశేఖర్, పొరండ్ల నితీష్, కళ్యాణపు శ్రీనివాస్,క్రాంతి. రాజు, దండె సురేష్, అడిగొప్పుల రాజేశం,గోరంటల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా.

ఐదవ రోజు లలితా మహా త్రిపుర సుందరిగా అమ్మవారికి అలంకరణ.

నూతనంగా ఎన్నికైన ధర్మకర్త మండలి ప్రమాణస్వీకారం మహోత్సవం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహటరీత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గం॥ 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరిగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచిన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరి (లలిత)గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్రదీక్ష తీసుకొని సాధకుడు మంత్రానుష్ఠానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేయో ఎందుకంటే ధనమూలమిదం జగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్ఠానం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనటానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది. పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉంటే గానీ దొరకదు అని వివేక చూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీతమోక్ష ప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక్క మార్ధవమైన గణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్థం. అంతేగాక పంచదశీ, షోడశీ మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మరుజన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడంలోని నేపథ్యం. ఈ రోజు అమ్మవారిని స్కందమాతా క్రమం బోధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కల్పాన్ని అనుసరించి దుమ్రహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ జరిపారు. పల్లకీ సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారిని దర్శించడం వల్ల యోగసిద్ధి కలుగుతుందని ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.గురువారం కార్యక్రమాలకు వాగ్దేవి విద్యాసంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి-వాణీదేవి, వాహినీదేవి, కళా సారీస్ ఫ్యాబ్రిక్స్ అధినేతలు పింగిళి పవన్రెడ్డి-శ్రీలత దంపతులు, పల్లె లక్ష్మణావుగౌడ్ సువర్ణ దంపతులు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయదాతలకు శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను ఆలయ ఈఓ రామల సునీత పర్యవేక్షించారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళీ సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు.గురువారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ డిప్యూటీ కమీషనర్ కృష్ణప్రసాద్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణా ధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి తదితరులున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాద ములు అందజేశారు.సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.సాయంకాలం దేవాలయ ప్రాంగణంలో తెలంగాణా ప్రభుత్వముచే నూతనంగా ఏర్పాటు చేయబడిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం చేయబడినది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఈ.ఓ రామల సునీత చే దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం ధర్మకర్తలుగా కమటం వేణుగోపాల్, కల్లూరి పవన కుమార్, శ్రీ కటకం రాములు, కారెంగుల సురేష్బాబు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, చిదర అంజనీదేవి, శ్రీ మాడిశెట్టి సతీష్ పేరాల శ్రీనివాసరావు, శ్రీ రమేష్ చందర్ భంగ్, చింతలపణి వాసవి రెడ్డి, మోతుకూరి మయూరి ఎక్స్ అఫీషియో మెంబర్ పార్నంది నర్సింహమూర్తిలు ప్రమాణ స్వీకారం చేశారు.

# బీబీపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర బీబీపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రోల్‌కాల్ వివరాలు, సిబ్బందికి కేటాయించిన విధులు, బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రాత్రి వేళల్లో నిరంతర గస్తీ నిర్వహిస్తూ రౌడీషీటర్లు, పాత నేరస్థులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు సూచించాలని తెలిపారు. డయల్ 112 ద్వారా అందే అత్యవసర కాల్స్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సహాయం అందించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని సూచించారు.
పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవం తం చేసి, నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకునేం దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యత పాటిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో బీబీపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నవీన్ చంద్రతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పోస్టుల భర్తీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ఖాళీల వివరాలు
ప్రొఫెసర్: 5 పోస్టులు
అసోసియేట్ ప్రొఫెసర్: 14 పోస్టులు
అసిస్టెంట్ ప్రొఫెసర్: 20 పోస్టులు
సీనియర్ రెసిడెంట్: 18 పోస్టులు
వాక్-ఇన్-ఇంటర్వ్యూ వివరాలు
తేదీ: 2026 అక్టోబర్ 28
సమయం: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు
వేదిక: ప్రభుత్వ వైద్య కళాశాల, కామారెడ్డి ప్రిన్సిపాల్ కార్యాలయం
ముఖ్యమైన సూచనలు
అర్హత కలిగిన అభ్యర్థులు తమ అసలు ధ్రువపత్రాలతో (ఒరిజినల్ సర్టిఫికెట్లు) ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరడమైనది.
ఈ నియామకాలకు సంబంధించి ఇతర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్సైట్ షషష.స్త్రవఎషెఝఝతీవసనఎ.శీతీస్త్ర ను సందర్శించవలసిందిగా సూచించారు.

## ఆర్‌బీఆర్ టవర్స్‌లో అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



మియాపూర్..ఆర్‌బీఆర్ టవర్స్‌లో బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు.ఈ సందర్భంగా అందమైన బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలకు మొదటి, రెండో, మూడో బహుమతులను అట్టేపల్లి రామప్రభు అందజేశారు. వేడుకల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కానుకలు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఆర్ టవర్స్ ప్రెసిడెంట్ ఓంప్రకాష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు, కృష్ణ పటేల్, ఏఆర్‌పీ టీమ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, మహిళా శక్తి, ఐక్యతను చాటిన ఈ వేడుకలు పండుగ శోభను నింపాయి.

## దసరా కానుకగా సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలు ప్రారంభం .

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. దసరా కానుకగా వరంగల్ లో మల్టీ సూపర్ స్పెషాలిటీ లో ఓ పి సేవలు ప్రభుత్వం ప్రారంభించనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 20న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పోటీ సేవలను ప్రారంభించిన సందర్భంగా నిరంతరం మంత్రులు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూస్తున్నామని అన్నారు. పనులు కూడా పూర్తి దశలోకి వస్తున్నాయని అన్నారు. మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లను వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హాస్పిటల్ వల్ల ఖమ్మం అదిలాబాద్ మెదక్ కరీంనగర్ వంటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎంజీఎంలో 3,000 మందికి ఓపి సేవలు అందిస్తున్నారని అన్నారు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభమైతే 5000 నుండి సుమారుగా 6, మందికి సేవలు అందిస్తారు. ట్రై సిటీలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు మొత్తం నవంబర్ నుండి డిసెంబర్ నెలల్లో అన్ని పనులు పూర్తి చేసి ఈ హాస్పిటల్ పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసురి సీతక్క, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కు డా చైర్ పర్సన్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని, మహిళలతో కలిసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు మరియు ప్రకృతి ఆరాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. మన ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ ఇలాంటి పండుగలను కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, ఆర్ఓ గోపాలరెడ్డి, డిఈ హనుమంతరావు, ఎఈ వేణు ప్రసాద్, టిపిఓ వినీత్, దేవరాజు, మేనేజర్ భాగ్యలక్ష్మి, ఆర్ఐ సాయిలు, రమేష్, ఆర్ పి లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మ సిబ్బంది, స్థానిక మహిళలు మరియు తదితరులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

# సారస్ మేళా--2026లో కామారెడ్డి మహిళల విజయాలు అభినందనీయం









### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ మైదానంలో నిర్వహిస్తున్న సారస్ మేళా--2026లో కామారెడ్డి జిల్లాకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ, విక్రయాలు చేపడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సారస్ మేళాలో సంప్రదాయ వంటకాలు, పచ్చళ్ళు, చిరుధాన్య ఉత్పత్తులు, గానుగ నూనెలను విక్రయిస్తూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్న దేవల సరోజ, కే. సుజాత, మోతే సుప్రియ విజయాలను జిల్లా కలెక్టర్ అభినందించారు. మహిళా సంఘాల సభ్యులు తమ నైపుణ్యాలను వ్యాపార అవకాశాలుగా మలుచుకుని ఆదాయం పొందడంతో పాటు ఇతర మహిళలకు ఉపాధి కల్పించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా అందుతున్న పొదుపు, రుణ సదుపాయాలు, బ్యాంకుల సహకారం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. మహిళలు తయారు చేస్తున్న సంప్రదాయ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలను పెంపొందించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు.
సారస్ మేళా వంటి ప్రదర్శనలు గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో వినియోగదారులకు పరిచయం చేసుకునేందుకు, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం జరుగుతుందని తెలిపారు.
సారస్ మేళాలో కామారెడ్డి జిల్లా మహిళలకు అవసరమైన సహకారం అందిస్తూ వారి విజయాలకు తోడ్పడుతున్న సంబంధిత అధికారులు, సిబ్బందిని కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. మహిళా సంఘాల సభ్యులు ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి సాధించి, ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో మహిళల విజయాలను, వారికి సహకరిస్తున్న సిబ్బంది కృషిని అభినందించడం ద్వారా మహిళా సాధికారతకు జిల్లా యంత్రాంగం తన ప్రోత్సాహాన్ని తెలియజేసింది.

# ఆడపడుచుల ఆనందాల వేడుకలో జిఎం రాధాకృష్ణ శ్రీవాణి దంపతులు.









నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా బుధవారం సాయంత్రం జరిగిన ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సింగరేణి సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ శ్రీవాణి దంపతులు మాట్లాడుతూ సింగరేణి లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఈ ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలను ఒకే కుటుంబంలా కలసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి బతుకమ్మ ఆటపాటలతో ఈ ప్రాంగణాన్ని పరవశింపజేశారు. వృత్తి ఒత్తిడులను మరచి కుటుంబ సమేతంగా పండుగ వాతావరణంలో గడపడం సంతోషకరం అన్నారు. 2025-26 సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించిన వివిధ రకాల వృత్తి శిక్షణా కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఈ సందర్భంగా సర్టిఫికేట్లను అందజేసి అభినందించారు. సంప్రదాయాలకు అద్దం పట్టేలా పేర్చిన ఉత్తమ బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అలాగే వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు చక్కటి బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, సి.ఎం.ఓ.ఏ సెక్రటరీ నరేష్, సీనియర్ పి.ఓ సురేందర్ ఏరియా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సేవా సమితి ప్రతినిధులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించిన జనహిత గణేష్ మండలి, టీఎన్జీవో, టీజీవో సంఘాలు

కామారెడ్డి జిల్లాలో జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో టీఎన్జీవో, టీజీవో సంఘాల సహకారంతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి సంబరాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటుతుందని తెలిపారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల విశిష్టతను భావితరాలకు తెలియజేసేలా పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, వాటిని భావితరాలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి, టీఎన్జీవో కార్యదర్శి, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, టీజీవో కార్యదర్శి సాయిరెడ్డి, జనహిత గణేష్ మండలి ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి మార్గంలో యువత.. ఆకలితో వచ్చిన వారికి అన్నదానం.



## అంచనాలకు మించి భక్తుల రాక.. 500 మందికి పైగ

## అన్నప్రసాద వితరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.వరంగల్ యువత అంటే సరదాలు, స్నేహితులతో షికార్లు మాత్రమే కాదు.. సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శం గా నిలవవచ్చని నిరూపించారు. నగరంలోని ఏకశిలా యూత్ అసోసియేషన్ సభ్యులు. ఏకశిలా నగర్‌లోని ఏకశిలా యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి మండపం వద్ద దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని యువకులు చేపట్టిన అన్నదాన కార్యక్రమం భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటింది.

గణపతి ఉత్సవాలతో పోలిస్తే దేవి నవరాత్రులకు తక్కువ మంది వస్తారన్న అంచనాతో ప్రారంభించిన అన్నదాన కార్యక్రమానికి అనూహ్యంగా భక్తులు తరలివచ్చారు. దీంతో కొద్దిసేపు నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, పరిస్థితిని చక్కదిద్దుతూ 500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. చివరి వరకు అందరికీ సమానంగా భోజనంతో పాటు స్వీటు, అప్పడం వడ్డించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. యువతలో సేవాభావానికి నిదర్శనం

ప్రస్తుత కాలంలో యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి, భక్తి, సేవ, సామాజిక బాధ్యత వైపు నడిపించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. పండుగలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం ద్వారా ఆధ్యాత్మికతలోని సేవా సందేశాన్ని యువకులు ఆచరణలో చూపించారు. ఏకశిలా యూత్ అసోసియేషన్ సభ్యులతో పాటు అన్నదాన నిర్వాహకులు మారిపల్లి రాహుల్ పటేల్(కన్నా యాడ్స్ సన్స్ ), కొండుచు అరవింద్ చారి, కారు పోతుల సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బెస్తం చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పనులను వేగవంతం చేయాలి.

## 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రంగషాయిపేట బెస్తంచెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేయిస్తున్నామని 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

గురువారం రోజున సద్దుల బతుకమ్మ పండుగ జరిగే బెస్తం చెరువు ప్రాంతాన్ని గుండు చందన పూర్ణచందర్ సందర్శించి చేస్తున్న పనులను పరిశీలించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ బతుకమ్మలతో వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి బెస్తశీ చెరువు మైదాన ప్రాంతంతోపాటు ఉరుసు బైపాస్ రోడ్డు వరకు వెళ్లే మెటల్ రోడ్డు మీద, ఖమ్మం రోడ్డు నాయుడు పంపు వెళ్లే మెటల్ రోడ్డు మీద డస్ట్ చల్లించడంతోపాటు పూర్తిస్థాయిలో లైటింగ్, సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. చేస్తున్న పనులను సంబంధిత అధికారులు పర్యవేక్షించడంతోపాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా



చూడాలని గుండు చందన పూర్ణచందర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు, శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్, ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రజ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## - పాల్గొన్న ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు





మియాపూర్ నీలగిరి వార్త. మియాపూర్‌లో నూతన ంగా ఏర్పాటు చేసిన సుప్రజ హాస్పిటల్‌ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్‌ను సందర్శించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. మాజీ మంత్రి హరీష్ రావు ఓ ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ,బిసి కమిషన్ మెంబర్ బాలలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,, కెపి వివేకానంద గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిసి సంఘం నేత జాజుల శ్రీనివాస్. మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, అశోక్ గౌడ్, కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, అట్టేపల్లి రామప్రభు, బీఎస్ఎన్. కిరణ్, సుప్రజ హాస్పిటల్ యాజమాన్యం దంతూరి రవీందర్ గౌడ్, దంతూరి హరిశంకర్ గౌడ్, శిగ విజయ్ గౌడ్ , హాస్పిటల్ , వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే గాంధీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు..

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ..

## ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరాం యాదవ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బలరాం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా



బలరాం యాదవ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నాయకుల జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా



కార్యక్రమాల ద్వారా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, నాగరాజు, రేపల్లె అశోక్, సన్నీ యాదవ్, మాధవ్, వెంకటయ్య, ప్రేమ్, సాయి చరణ్, మల్లికార్జున్, రవితేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేరి రామ్ చందర్ యాదవ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త.. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరీకపూడి గాంధీ కి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు బేరి రామ్ చందర్ యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందేలా కుమార్ యాదవ్, సిరిపురం హరికృష్ణ చారి బీసీ కులాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి



రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ మునుమందు ఉన్నత పదవులు రావాలని మరింత నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నటువంటి ఎమ్మెల్యే కి మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505.
Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.